విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 23 ఫిబ్రవరి 2025 8 పేజీలు

అగ్రిగోల్డ్ బాధితులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించండి

కేతినేని అగస్టీన్



విశాలాంధ్ర-సత్తెనపల్లి : అసెంబ్లీ సమావేశాల్లో అగ్రిగోల్డ్ బాధితులకు బడ్జెట్ కేటాయించాలని, అగ్రిగోల్డ్ ఆస్తులు రక్షించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని, నెల్లూరు జిల్లా వరికుంటపాడులో అగ్రిగోల్డ్ పొలాల్లో ఎర్రచందనం, జామాయిల్ కలపను దొంగతనం చేసి, అడ్డుకున్న అగ్రిగోల్డ్ బాధితులపై దౌర్జన్యం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ అన్నారు. అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు శనివారం వినతిపత్రం అందజేశారు. కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ సమర్థ అధికారుల బృందంతో ప్రత్యేక కమిటీ(ఎస్పీవీ)ని ఏర్పాటు చేసి బాధితుల సమస్యలు పరిష్కారించాలని, అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయించి, జప్తు చేసిన ఆస్తులన్నింటిని కోర్టులో అబ్సెల్యూట్ చేయించాలని కోరారు. జప్తు చేసిన ఆస్తుల రక్షణ బాధ్యతను సీఐడీ చీఫ్ పర్యవేక్షణలో మండల రెవెన్యూ, పోలీసు అధికారులకు అప్పగించి కాపాడాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో అగ్రిగోల్డ్ బాధితుల విషయంపై చర్చించి బడ్జెట్ కేటాయించి సత్వర న్యాయం చేయించాలని కోరారు. అత్యవసర వైద్యం, విద్య, బిడ్డల పెళ్ళిళ్ళు లాంటి అవసరాలు ఉన్నవారికి, లక్షలోపు మిగతా 2 లో ...

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కృష్ణా-గుంటూరు పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బంధీగా చేపట్టడం జరిగిందని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ పై కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి లతో కలసి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్డులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ ఎలెక్షన్ ఏజెంట్‌గా నియమించుకోవడానికి 22వ తేదీనే ఆఖరి రోజని, ఏజెంట్‌గా మిగతా 2 లో ...

నియంత్రణలో బర్డ్‌ఫ్లూ

- బయో సెక్యూరిటీ చర్యలను కొనసాగించాలి
- ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- పర్యవేక్షణతో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు
- పారిశుధ్య పనుల్లో అలసత్వం వద్దు
- ఎన్టీఆర్ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో బర్డ్‌ఫ్లూ నియంత్రణలోనే ఉందని, అయినా అప్రమత్తంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. వైరస్ నివారణ, నియంత్రణ చర్యలపై సమీక్షించేందుకు కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన శనివారం కలెక్టరేట్‌లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిరంతర పర్యవేక్షణతో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పశుసంవర్థక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఏవైనా అపోహలు ఉంటే క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది తొలగించాలని అధికారులకు సూచించారు. ఎ.కొండూరు మండలం, మిగతా 2 లో ...

రేపు భవన నిర్మాణ కార్మికుల ధర్నా

విజయవంతం చేయండి : కాసా సాంబయ్య

విశాలాంధ్ర-మాచర్ల: పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 24న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ భవన నిర్మాణ సంఘం ఉపాధ్యక్షులు కాసా సాంబయ్య కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సాంబయ్య మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి పాటు పడాల్సిన ప్రభుత్వాలు చట్ట సవరణలకు పాల్పడి కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. సంక్షేమ బోర్డులో రాష్ట్రవ్యాప్తంగా 46వేల క్లైములు పెండింగ్లో ఉన్నాయన్నారు. విషయంపై పలుమార్లు పాలకులకు విన్నవించు కున్నా ఫలితం కనబడటం లేదన్నారు. కార్మికులకు భద్రత, మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

అగ్రిగోల్డ్ బాధితులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించండి

డిపాజిట్ చేసిన చిన్న పొదుపుదారులకు తక్షణ చెల్లింపులకు తగిన ఏర్పాట్లుచేసి మరో డిపాజిట్‌దారుడు బలికాకుండా అదుకోవాలని కోరారు. ప్రజాప్రతినిధిగా తమరు తమ పలుకుబడిని ఉపయోగించి ఆయా వేదికలలో ఈ బాధితుల సమస్యలను ప్రస్తావించుటతోపాటు, నెల్లూరు జిల్లా వరికుంటపాడు అగ్రిగోల్డ్ పొలాల్లో ఎర్రచందనం, జామాయిల్ చెట్లను నరికి సుమారు రూ.40 కోట్ల కలపను అమ్ముకున్న రాజకీయ పార్టీ నాయకులను వెంటనే అరెస్టు చేసి, వారి దగ్గర ఆ డబ్బులను రికవరీ చేపించాలని, వారు బాధితులపై దౌర్జన్యం చేయడాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ విషయం గురించి కూడా సీఎం, డిప్యూటీ సీఎంలకు తమ పేరుతో లేఖలు పంపి త్వరితగతిన బాధితులకు న్యాయం చేకూర్చమని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ కరిముల్లా, సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, జగన్నాథం, కోటేశ్వరరావు, కొత్తూరి శ్రీనివాసరావు, కూరపాటి సుబ్బారాయుడు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

నియమించుకోదలచిన వారు దరఖాస్తులు అందించాలన్నారు. అన్ని జిల్లాల్లో పోలింగ్ సిబ్బందికి ఆల్ఫా బెటిక్ ఆర్డర్‌లో అభ్యర్థుల లిస్టు అందివ్వడం జరిగిందన్నారు. పోటీలో వున్న అభ్యర్థులు సోషల్ మీడియా, ప్రింట్ మీడియాల ప్రకటనలు ఇవ్వదలచుకుంటే నమూనా బ్యాలెట్ పేపర్‌లో వారికి కేటాయించిన నెంబరును మాత్రమే చూపించాలన్నారు. ఓటర్ల లిస్టు అందరికి అందించడం జరిగిందని, ర్యాండమ్ చెకప్ చేసుకోవచ్చన్నారు. పోలింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని , పోలింగ్ కు 48 గంటల ముందు అభ్యర్థులు ప్రచారాన్ని నిలిపి వేయాలన్నారు. పోలింగ్ ఏజెంట్లకు ఐడి కార్డులు ఇవ్వడం జరుగుతుందని, ఏజెంట్ గా నియమించబడే వ్యక్తి లోకల్ బాడీలో మెంబర్ గా, ప్రభుత్వ శాఖలలో రెగ్యులర్, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగి గా, ప్రభుత్వ పెన్షనర్‌గా గాని అయి వుండరాదన్నారు. ఏజెంట్ ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాలకు చెందిన వ్యక్తి అయి వుండాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల కొరకు ఈ నెల 28 వ తేది సాయంత్రం 4 గంటల లోపు రెండు సెట్లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో కలెక్టరేట్ కో ఆర్డినేట్ సెక్షన్ పర్యవేక్షకురాలు మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రేపు భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ఆరోగ్య భద్రత, ఆహార భద్రత కరువై దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. కార్మిక సంఘాల సుధీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న సంక్షేమ చట్టం నూరు శాతం అమలుకు నోచుకోవడం లేదన్నారు. సంక్షేమ చట్టం ప్రకారం కార్మికులకు సహజ మరణం, ప్రమాదం మరణం, అంగవైకల్యం సంభవిస్తే ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్నాయన్నారు. సెస్ వసూలు చేసుకున్న నాటి జగన్ ప్రభుత్వం ఆ నిధులను అవసరాలకు దారి మళ్లించిన సంగతిని గుర్తు చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును పునః ప్రారంభిస్తామని మేనిఫెస్టోలో పెట్టారని, కొత్త ప్రభుత్వంలో కార్మికులందరికీ మంచి జరుగుతుందని ఆశగా ఎదురుచూస్తున్నారని, కానీ అధికారం చేపట్టి 9 నెలలు గడుస్తున్నా ఇంతవరకు సంక్షేమ బోర్డు అమలుకు నోచుకోకపోవడం కూటమి పాలకుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందన్నారు. ఇప్పటికైనా పాలకులు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్ డి భాషా మేస్త్రి, విష్ణుమూలకల అప్పారావు, గాజుల చెన్నయ్య, వందన కుమార్, బత్తిన వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, చిన్న యేసు, షేక్ మౌలాలి, ఆది వెంకటేశ్వర్లు, పగడాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నియంత్రణలో బర్డ్‌ఫ్లూ

దీప్లానగర్ పరిసర ప్రాంతాల్లో నియంత్రణ, కట్టడి చర్యలను కొనసాగించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి విషయంలోనూ నిర్దిష్ట స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను అనుసరించాలన్నారు. సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీపీవో పి.లావణ్య కుమారి, డీడీ డా. మోజెస్ వెస్లీ, ఏడీ డా. స్వామి తదితరులు పాల్గొన్నారు.

పొన్నెకల్లులో నాజర్ వర్ధంతి

విశాలాంధ్ర-తాడికొండ : బుర్రకథ పితామహుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత షేక్ నాజర్ 28వ వర్ధంతి దూదేకుల సంఘం ఆధ్వర్యంలో పొన్నెకల్లు గ్రామంలో శనివారం జరిగింది. సంఘం నాయకులు నాజర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘ నాయకులు డి.నాగూర్ వలి, ఎస్.రాజ్ కుమార్, షేక్ సర్దార్, షేక్ షరీఫ్, రేపూడి శ్రీనివాసరావు, షేక్ ఆదాము సాహెబ్, శాఖమూరి సాంబశివరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకానిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి మార్చి 1వ తేది వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన ఉపకమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. 26న మహాశివరాత్రి పర్వదినమున ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామి వారి గర్భ గుడిలో మూలవిరాట్‌కు అభిషేకాలు అనుమతించబడునని తెలిపారు. తదుపరి భక్తులను కేవలం దర్శనానికి మాత్రమే అనుమతిస్తారన్నారు. భక్తులకు రూ.100ల అభిషేక మండపంలో అభిషేకాలకు అనుమతిస్తారన్నారు. రాత్రి 10.30 గంటల నుంచి లింగోద్భవ ఏకాథ ద్రవ్యములతో విశేషముగా ఏకాథ రుద్రాభిషేకము రాత్రి 12 గంటల నుంచి గజవాహనముపై ఎదుర్కోలోత్సవము, రాత్రి 2 గంటల నుంచి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణోత్సవము అత్యంత వైభవంగా జరుగునని తెలిపారు. 27న సాయంత్రం 5 గంటలకు శ్రీ స్వామి, అమ్మవార్ల రథోత్సవం, 28న సాయంత్రం 5 గంటలకు దేవస్థాన ఉత్తర భాగమున మంచి నీటి చెరువులో శ్రీ స్వామి, అమ్మవార్లకు తెప్పోత్సవము నిర్వహించబడునన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆదివారం శ్రీమల్లేశ్వర స్వామి వారు శ్రీ భ్రమరాంబ అమ్మవారు పెండ్లి కుమారునిగా, పెండ్లి కుమార్తెగా భక్తులను అనుగ్రహించెదన్నారు. రాష్ట్రనలుమూలల నుంచి దేవాలయంకు విచ్చేయు భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణకు తగు ఏర్పాటు చేయుట జరిగిందన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, పంచహారతులు 8 గంటలకు స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకం, సాయంత్రం 4 గంటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రాశన, దీక్షధారణ, త్రిశూలపూజ, అంకురారోపణ, వాస్తుపూజ, శైవాగ్ని ప్రతిష్ఠాపన జరుగునని రాత్రి 10.30 గంటలకు ధ్వజారోహణ, ఆలయ బలిహరణ, సంతానముద్దలు పెట్టునని దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు తెలిపారు.

చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రకు అందజేయాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : పొనుగుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ శనివారం జరిగింది. పంచాయత్ రాజ్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి గుంటూరు ఆదేశాల ప్రకారము రెండు రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త పదార్థాలను వేరు చేసి డోర్ టూ డోర్ చెత్త సేకరణకు వచ్చిన క్లాప్ మిత్రా సిబ్బందికి అందచేయాలని గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్స్, క్లాప్ మిత్రా సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీఐ హైమారావు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో వాహనాలు నడిపేవారు తప్పని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించిన ప్రాంతాలలో వాహనాలను నిలపాలని రెండవ పట్టణ సీఐ హైమారావు అన్నారు. పట్టణంలోని కోట సెంటర్లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై టూ టౌన్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ హైమా రావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, రేష్ డ్రైవింగ్ చేయవద్దని ట్రాఫిక్ నిబంధనలను పాటించని డ్రైవర్ల పై కేసులు నమోదు చేస్తామని అన్నారు.

ఫాం పాండ్ కు రైతులను గుర్తించాలి

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన ఫారం పాండ్ కు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ఫారం పాండ్ (పంట సంజీవని) సంబంధించి 10 మంది రైతులను గుర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, ఏపీఓ చినవెంకటేశ్వర్లు, అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

'స్వచ్ఛ ఆంధ్ర'లో ప్రజలందరినీ బాగస్వామ్యులను చేయాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరినీ బాగస్వామ్యులను చేయాలని ఈఓపిఆర్డి షేక్ రబ్బాని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈసందర్భంగా ఈఓపిఆర్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డిపిఓ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. శని,ఆదివారాలలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో అన్ని గ్రామాలలో రోడ్ల ప్రక్కన ఉన్న చెత్తను తొలగించి క్లాప్ మిత్రలకు తడి, పొడి చెత్త ను వేరుచేసి వర్మీ తయారు చేయటంపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, హసన్ పీరా, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు

చిలకలూరిపేటకు రైల్వే లైను అత్యవసరం : ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేటలో రైల్వేలైన్ అత్యవసరమని, ఈ దిశగా రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ హామీ ఇచ్చారు. శనివారం రైల్వే లైన్ సాధన సమితి ఆధ్వర్యంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ను కలసి చిలకలూరిపేట రైల్వే లైన్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ స్పందిస్తూ ఈ ప్రాంతానికి రైల్వేలైను ఏర్పాటు చేయాలని గతం నుంచి ఎన్నో ప్రయత్నాలు కొనసాగాయని, దశాబ్దాల కిందటే నాటి చిలకలూరిపేట ఎమ్మెల్యే గా ఉన్న స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య నాటి గుంటూరు ఎంపీ ఆచార్య ఎన్జీ రంగా దృష్టికి రైల్వే ఆవశ్యకత తీసుకువెళ్లారని గుర్తు చేశారు. రైల్వేలైన్ వల్ల చిలకలూరిపేటతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. చిలకలూరిపేటలోని స్పిన్నింగ్ మిల్లులు, పొగాకు పరిశ్రమ, బాపట్ల జిల్లా పర్చూరు, మార్టూరు గ్రానైట్ పరిశ్రమల నుంచి ఎగుమతులు, దిగుమతులు ఆయ్యే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. స్థానికంగా ఉన్న స్పిన్నింగ్, ఆయిల్ మిల్లులు తమ సరుకులను దూరప్రాంతాలకు రవాణా చేయడానికి ఏటా సుమారు రూ. 100 కోట్లు పైబడి వెచ్చిస్తున్నారని, స్థానికంగా ఉన్న పలు పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు ఇతరా రాష్ట్రాలకు చెందిన వారే. వారి ప్రయాణ సౌకర్యానికి రైల్వేలైను ఎంతో ఆవసరమని తెలిపారు. దీంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా కొండవీడు వంటి చారిత్రక ప్రదేశాలకు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు చేరుకోవడానికి ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా రైల్వేలైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుబాని మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజా సంఘాల నాయకులు, పారిశ్రామికవేత్తలు సైతం సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. ఈ అంశంపై ముందడుగు పడాలంటే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైల్వేలైన్ సాధన కోసం కార్యాచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ప్రజలు కలిసి రావాలని, స్వచ్ఛంధంగా మద్దతు తెలిపి రైల్వేలైన్ సాధన కోసం జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఎమ్మార్పీఎస్ నాయకులు అడపా మోహన్‌మాదిగ, ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రేపు కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన

విశాలాంధ్ర-దాచేపల్లి: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు తలపెట్టినట్లు రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘ సహాయ కార్యదర్శి కాసా సాంబయ్య చెప్పారు. శనివారం నారాయణపురం సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం బోర్డు నుంచి తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో భాగంగా పని భద్రత, ఆరోగ్య భద్రత, ఆహార భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా కల్పించాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకట్రావు, జిల్లా సహాయ కార్యదర్శి బాబూరావు, గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్మాగారం నుంచి వెలువడే దుమ్ము, ధూళితో ఉండలేకపోతున్నాం

తంగెడ గ్రామస్తుల ఆవేదన

విశాలాంధ్ర-దాచేపల్లి: కృష్ణా నదీ తీరానున్న తంగెడ గ్రామంలో సిమెంటు పరిశ్రమ నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళితో ఉండలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరంతా అధ్వానంగా ఉందని వాపోయారు. పొలాల్లో పంటలన్నీ దుమ్ము, ధూళితో ఎండిపోతున్నట్లు పేర్కొన్నారు. ఇళ్ళలో కూడా ఉండలేకపోతున్నామని, రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు.

పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే జూలకంటి

విశాలాంధ్ర-మాచర్ల: పెన్షనర్ల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. స్థానిక పెన్షనర్ల భవనంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నాటి జగన్ పాలనలో పెన్షన్ పై ఆధారపడి జీవించే వారిని అనేక ఇబ్బందులకు గురి చేశారని సకాలంలో పెన్షన్ అందక మానసిక ఇబ్బందులకు గురయ్యారన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను గత పాలకులు చిన్నాభిన్నం చేసినప్పటికీ పెన్షనర్ల కు సకాలంలో వారి ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందన్నారు. పెన్షన్ దారులకు చంద్రబాబు ఇంటికి పెద్ద కొడుకులా పెన్షనర్లకు అండగా ఉంటున్నారు అన్నారు. ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీవీ కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా నిలిచి ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతయ్య స్థూపాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ : కారంపూడి రోడ్డు కళ్యాణపురి కాలనీ ఆర్సీ ఎదురుగా ఉన్న కామ్రేడ్ వీరిశెట్టి సీతయ్య స్మారక స్థూపాన్ని పగల కొట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినుకొండ టౌన్ సి.ఐ శోభన్ బాబుకి సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ నాయకులు బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము మాట్లాడుతూ. కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే అయిన పులుపుల వెంకట శివయ్య సహచరుడు కామ్రేడ్ వీరిశెట్టి సీతయ్య వినుకొండ పంచాయతీ ఉపసర్పంచిగా పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకొని బడుగు బలహీనవర్గాల కోసం నిరంతరం కష్టపడిన గొప్ప వ్యక్తిని వీరి పేరుని కారంపూడి రోడ్ లోని ఒక వీధికి సీతయ్య నగర్ గా నామకరణ కూడా చేయడం జరిగిందని, అటువంటి గొప్ప నాయకుడిని ప్రజలు నిత్యం స్మరించుకుంటూ ఉండాలని వీరిశెట్టి సీతయ్య సతీమణి వీరిశెట్టి గాలెమ్మ కోరిక మేరకు ఆనాడు ఉన్న సిపిఐ పార్టీ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో వీరిశెట్టి సీతయ్య సొంత పొలాల్లో వీరిశెట్టి సీతయ్య స్మారక స్థూపాన్ని సిపిఐ పార్టీ నియోజకవర్గ సమితి నిర్మించిందని నేడు రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చేటప్పటికి సీతయ్య స్మారక స్థూపాన్ని పగలకొట్టి ఆ స్థలాన్ని కోట్లల్లో విక్రయాలు చేయాలని కొంతమంది వ్యక్తులు సీతయ్య స్థూపాన్ని, సీతయ్య సమాధులను, ఆయన సతీమణి వీరిశెట్టి గాలమ్మ సమాధులను, సీతయ్య తల్లి సమాధి కూడా పగలగొట్టి ఈ స్థలాన్ని కోట్లల్లో విక్రయాలు చేయాలని కొంతమంది వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పోలీసు వారు వెంటనే ఈ స్థూపాన్ని పగలగొట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు పఠాన్ లాల్ ఖాన్, కొండ్రముట్ల సుభాని, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, సుబేదార్, యూనిస్, ఎస్. కె.మస్తాన్వలి, కొప్పరపు మల్లికార్జున, రాయబారం వందనం, పొట్లూరి వెంకటేశ్వర్లు, జల్లి వెంకటేశ్వర్లు, మరీ బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

విశాలాంధ్ర-మాచర్ల: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా వున్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని సీపీఐ మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి నర్రా రంగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్ లో శనివారం జరిగిన ఏఐవైఎఫ్ నాయకుల సమీక్ష సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం గా చంద్రబాబు అధికారం చేపట్టగానే తొలి సంతకం చేశారని, కాని నేటికి నోటిఫికేషన్ వెలువడలేదన్నారు. నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో లక్షలాది రూపాయలు హెచ్చించి కోచింగ్ తీసుకుంటున్నారని, కానీ నోటిఫికేషన్ ఎప్పుడొస్తుందో తెలియక అయోమయ పరిస్థితులలో అభ్యర్థులున్నారన్నారు. అదేవిధంగా అనంతపురం, కర్నూలు, కడప, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు పోస్టుల ఎంపిక విషయంలో అన్యాయం జరిగిందని, తక్కువ పోస్టులు మంజూరు చేశారని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా అన్ని వివరాలతో కూడిన డీఎస్సీ నోటిఫికేషన్ ను ప్రభుత్వం విడుదల చేయాలని వారు కోరారు. అనంతరం తహశీల్దార్ బి.కిరణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ మిద్దెపోగు బాబురావు, కాళ శివయ్య, అబ్రహం లింకన్, గురజాల అప్పారావు, పల్నాడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం, రొంపిచర్ల జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలల్లో అంగన్వాడీ టీచర్లకు 120రోజుల పాటు జరుగుతున్న శిక్షణా తరగతులు నాలుగవరోజైన శనివారం కొనసాగాయి. మండలంలో వి.రెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శిక్షణా తరగతులను ఎంఇఓ డి. బ్రహ్మేశ్వరరావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు ఉత్సాహంగా జరుగుతున్నాయన్నారు. అంగన్వాడీ టీచర్లకు బోధన తీరు మెరుగుపడేందుకు శిక్షణా తరగతులు దోహదపడుతాయని అన్నారు. శిక్షణా తరగతులలో నేర్చుకొన్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శిక్షణా తరగతులను దిగ్విజయంగా చేయాలని ఆయన కోరారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు జ్ఞానజ్యోతి శిక్షణా తరగతుల ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు వై.మల్లిఖార్జునరావు, హనుమంతరావు, ఐసిడియస్ సూపర్ వైజర్ కె.శశిదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన జంగం క్రిస్టారెడ్డి, S/o. రామ కృష్ణా రెడ్డి, R/o.క్రోసూరు గ్రామం,మొవ్వ(మం), కృష్ణాజిల్లా అను వారి నుండి సంబంయిస్ పొంది ఇచ్చుచున్న ప్రకటన. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింటునకు మాత్రమే చెందిన ఆస్తి అయి వున్నది. ఈ నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్తిపై నా క్లయింటునకు తప్ప ఇతరులు ఎవ్వరికీ ఎటువంటి హక్కు లేదని, నాక్లయింటు మాత్రమే సంపూర్ణ స్వాధీన హక్కుతో అనుభవించుచున్నాడని తెలియ జేయుటమైనది. సదరు ఆస్తిపై నాక్లయింటు ఇప్పటి వరకు ఎటువంటి క్రయ విక్రయాలు జరుపలేదని ఈనోటీసు ద్వారా తెలియ జేయటమైనది. ఎవ్వరికైనా సదరు ఆస్తి బాలుకు అభ్యంతరములు ఉన్నచో 7 రోజులలోగా తెలియపరచగలరు.

షెడ్యూలు:కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్, సాంబమూర్తి నగర్ గ్రామములోని సబ్ డివిజన్ సర్వే నెం.385/4, దాఖలా Ac.14.0సెంట్లు భూమి సరియగు 67,200చ.గు॥ స్థలము.

యం.వి. సురేష్, అడ్వకేట్
తెనాలి, గుంటూరుజిల్లా. సెల్: 9885008778

ఘనంగా నాజర్ వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నూరు: కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసమని ప్రజలను చైతన్యపరిచేందుకని బుర్రకథ పితామహుడు నాజర్ తన బుర్రకథ ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాదిమంది ప్రజలకి చైతన్యపరిచిన కళాకారుడు పద్మశ్రీ నాజర్ అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. పొన్నూరులో స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద బుర్రకథ పితామహుడు పద్మశ్రీ నాజర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాజర్ గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో 1920 ఫిబ్రవరి 5న జన్మించారని కడు పేద కుటుంబంలో ఆయన పుట్టి పెరగడం జరిగిందని అన్నారు. చిన్నతనం నుండి కలల పట్ల ఆసక్తి ఉన్న వ్యక్తి నాజర్ అన్నారు. ఈ కార్యక్రమానికి కళాకారుడు పొన్నూరు నియోజకవర్గ ప్రజానాట్యమండలి నాయకులు వీర రాఘవయ్య అధ్యక్షత వహించగా రామారావు మాట్లాడుతూ చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా గతం ఎంతో ఘన కీర్తి కలవడం అని తెలుగుజాతి పౌరుషాన్ని పాట రూపంలో రాసినటువంటి మాజీ ఎమ్మెల్యే సీపీఐ నాయకులు వేములపల్లి శ్రీకృష్ణ లాజర్ చిన్నతనంలోనే ఆయన కలల పట్ల ఆయనకు ఉన్న ఆసక్తిని గమనించి బుర్రకథ నేర్పించడం జరిగిందని అన్నారు. తద్వారా నాజర్ బుర్రకథ ద్వారా ప్రజలను చైతన్య పరచటానికి ఎంతో ఉత్సాహంగా బుర్రకథలు చెప్పారని ఆయన చెప్పిన బుర్రకథలలో కష్టజీవి, బెంగాల్ కరువు, అల్లూరి సీతారామ రాజు వగైరా ప్రజలను విశేషంగా ఆకర్షించాయని అన్నారు. అధ్యక్షత వహించిన కళాకారుడు పద్య గాయకుడు వీరరాఘవయ్య మాట్లాడుతూ మారుమూల కొన్నికల్లు గ్రామంలో పుట్టి జాతీయస్థాయిలో ఆయన పేరు ప్రఖ్యాతులు పొందారని అందువలననే ఆయన ప్రతి పని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ బిరుదు ఇవ్వడం జరిగిందని అన్నారు. నాజర్ చిన్నతనంలోనే కృష్ణ లీల, పాదుకా పట్టాభిషేకం, భక్త రామదాసు తదితర నాటికల్లో స్త్రీ పాత్ర ధరించడం జరిగిందని అన్నారు. అలాంటి కళాకారుల్ని మనం కోల్పోవడం కళా ప్రపంచానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సురేష్ నరసింహారావు, టైలరింగ్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

జి.వి.కె. మురళి (సెల్: 99632 97396) తండ్రి: లేటు జి.సదానందం అను నేను తెలియజేయునది- నేను గుంటూరు సిటి, సంపత్‌నగర్, టి.యస్ నెం. 673/2లు నందలి 300 చదరపు గజముల స్థలమును ఆలపాటి శ్రావణ్‌కుమార్ గారి నుండి కొనుగోలు చేయుచున్నాను. కావున సదరు ఆస్తి విషయమై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోగా తెలియజేయగలరని కోరుతున్నాను.

CHANGE OF SURNAME

I, ANNAPUREDDY LATCHIREDDY, S/o.ANNAPUREDDY VEERA REDDY, R/o. Flat No. A-240, Near Poleramma Temple, Konanki Village, Piduguralla Mandal, Palnadu District, A.P.-522413 do hereby solemnly affirmed and stated as follows: My surname was ANNAPAREDDY has been changed to ANNAPUREDDY, this new surname mentioned in my Aadhar Card No. 4025 6318 4827 & PAN Card No. AGBPA4566C. The above two surnames are one and me. This is my sincere submission to the authorities, if anything false found in future that I will liable to punish.

బర్డ్ ఫ్లూతో చికెన్ షాపులు వెలవెల

తగ్గిన అమ్మకాలతో దుకాణదారులు విలవిల

విశాలాంధ్ర-రెంటచింతల: బర్డ్ ఫ్లూ భయంతో జనం చికెన్ కు దూరంగా ఉండటంతో సాధారణ రోజుల్లో రద్దీగా ఉండే చికెన్ దుకాణాలు బర్డ్ ఫ్లూ దెబ్బకు వెలవెలబోతున్నాయి. వార్తల్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిందని తెలుసుకున్న ప్రజలు చికెన్ తినేందుకు ఆసక్తి చూపడం లేదు. ప్రజలు చికెన్ కు బదులుగా మటన్, చేపల దుకాణాలు వైపు దృష్టి సారించారు. చికెన్ తిని అనారోగ్య సమస్యలు ఎదుర్కోవడం కన్నా మాంసం, చేపలు తిని ఆరోగ్యంగా ఉందామని మాంసం ప్రియులు భావిస్తున్నారు. దీంతో ధరల ప్రభావం కారణంగా చికెన్ దుకాణాల్లో గిరాకీలు బాగా తగ్గి మటన్ షాపుల్లో గిరాకీ పెరిగింది. రెంటచింతలలో చికెన్ షాపులు దాదాపు 17

వరకు ఉండగా ఏ చికెన్ దుకాణం చూసినా కస్టమర్లు లేక ఖాళీగా కనిపిస్తున్నాయి. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో ప్రజలు చికెన్ షాపుల వైపు చూడకుండా ప్రత్యామ్నాయంగా మటన్ దుకాణాలు వైపు వెళ్లి మాంసం కొనుగోలు చేస్తున్నారు. చికెన్ తినాలంటే భయపడుతున్న జనాలు మటన్ షాపులకు క్యూ కడుతుండడంతో మటన్ ధర అమాంతం పెరిగింది. దీంతో మటన్ విక్రయదారులు బాగా క్యాష్ చేసుకుంటున్నారు. సాధారణ రోజుల్లో కిలో చికెన్ ధర రూ.240 వరకు ఉండగా నేడు కిలో రూ.130 లకు తగ్గినా కొనుగోళ్లు లేకపోవడంతో చికెన్ దుకాణదారులు నైరాశ్యంలో ఉన్నారు. చికెన్ అమ్మకాలు భారీగా తగ్గడంతో మెయింటెన్ చేయటం కష్టతరంగా ఉందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ అలెర్ట్ తో అందుబాటు ధరల్లో ఉండే కోడికి వచ్చిన రోగంతో జనం జేబులకు చిల్లులు పడుతున్నాయి.

అంగన్వాడీలకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-దుగ్గిరాల : స్థానిక బాలుర హైస్కూల్‌లో శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభించారు. సాల్ట్ ప్రోగ్రాం సపోర్టింగ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫరేషన్‌లో భాగంగా రెండవ స్పెల్ శనివారం ప్రారంభంచారు. ఈ 24 నుండి 25వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. కోర్సు డైరెక్టర్ ఎంఈఓ కాజా లక్ష్మీనారాయణ, వెన్యూ డైరెక్టర్ జి బాలసుందరం, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు ఉస్సం ప్రసాదు, రబ్బాని, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

కోటప్పకొండలో అభివృద్ధి పనులపై గోపిరెడ్డి అసంతృప్తి

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ లో జరుగుతున్న పనులు అసంతృప్తిగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సందర్భంగా కోటప్పకొండలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం డాక్టర్ గోపిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటప్పకొండ కాల్వకట్ట వద్ద మెట్ల పనులు పూర్తి కాలేదు అన్నారు. కోటప్పకొండ జంక్షన్ వద్ద ఉన్న శివుని విగ్రహం వద్ద వాటర్ ఫౌంటెన్ సరిగా పనిచేయట్లేదని, నీరు అపరిశుభ్రంగా ఉన్నదని వెంటనే సరిచేయాలని, రోడ్లు ఎక్కడ కూడాపూర్తిస్థాయిలో పూర్తి కాలేదని, ఎల్లుండి ఏకాదశి పండుగ రోజు అని, ఏకాదశి నుండే భక్తులు కోటప్పకొండకు రావడం ప్రారంభిస్తారని, అయినా ఇంతవరకు పనులన్నీ అసంపూర్తిగా ఉన్నాయని, అధికారులు ప్రజాప్రతినిధుల మధ్య పూర్తిగా సమన్వయం కొరవడిందని అన్నారు. అనంతరం కోటప్పకొండ పైన ఉన్న త్రికోటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి చేయూత

విశాలాంధ్ర, దుగ్గిరాల : మండల పరిధిలోని చింతలపూడి గ్రామ వాస్తవ్యులు శ్రీ మన్నవ ఇమ్మానియేలు రూ.5 వేలు, శ్రీ రాయపూడి వెంకటేశ్వరరావు రూ.10 వేలు తెనాలి ఐతానగర్, ప్రకాశం రోడ్డు నెహ్రూ రోడ్డు కూడలిలో, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్‌లో నిర్మాణం జరుగుతున్న సందర్భంగా విగ్రహనికి సహాయ సహకారాలు అందించారు.

ప్రశంసలు అందుకున్న పల్లెటూరి ప్రతిభ

విశాలాంధ్ర-వినుకొండ : పావస్, జస్టిస్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించిన వినుకొండ వాసవి హైస్కూల్‌లో జరిగిన 'చిత్రకళా పండుగ'లో వినుకొండ మండలం గోకనకొండకి చెందిన గండికోట బాజీ ఎంతో సహజంగా గీసిన 'కోడి పుంజు' చిత్రానికి ప్రత్యేక ప్రశంసలు లభించాయి. ఒక పక్క కూలీ పనులు చేస్తూ.. ప్రముఖ చిత్రకారుడు డా వజ్రగిరి జెస్టిస్ ప్రోత్సాహంతో గత కొన్నేళ్లుగా చిత్రాలు గీస్తున్న బాజీ గీసిన ఈ చిత్రం గుంటూరులో జరిగిన జాతీయ స్థాయి చిత్రకళా పోటీలలో జ్యూరీ అవార్డుకు ఎంపికైంది. పల్లెటూరికి చెందిన పేద కళాకారుని వినుకొండ ప్రముఖులు, వినుకొండ మున్సిపల్ చైర్మ పర్సన్ సతీమణి షకీలా దస్తగిరి, ప్రముఖ న్యాయవాది పి.జె. లూకా, డా వజ్రగిరి జెస్టిస్, టీచర్ ఒంగోలు బ్యూలా, మద్దు వెంకట స్వామి, మాతంగి సాంబశివరావు, మాస్టర్ కేశవ సూరి, కవి కరీముల్లా, పావస్ చిత్రకారులు బాజీ ని అభినందించారు. భవిష్యత్తులో గొప్ప అవార్డులు అందుకోవాలని అభిలాష వ్యక్తం చేశారు.

మున్సిపల్ కార్మికురాలి మృతికి సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సంతాపం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సభ్యురాలు, పారిశుధ్య కార్మికురాలు పొట్లూరి వెంకట లక్ష్మి (30) అనారోగ్య కారణంతో శనివారం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు,మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమరగిరి చెంచయ్య, పుట్టాల ఆక్కులయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కోటప్పకొండలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అరవిందబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: ఈనెల 26వ తేదీ మహాశివరాత్రి పండుగ సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి తిరునాళ్ల ఏర్పాట్లను, అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శనివారం పరిశీలించారు. కొండ దిగున, ఘాట్ రోడ్డు ఇరువైపులా, కొండపై దేవాలయం ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పండుగ నాటికి అభివృద్ధి పనులన్నీ వేగంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేలా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 3 పోలింగ్ కేంద్రాలు

విశాలాంధ్ర, దుగ్గిరాల : కృష్ణ గుంటూరు జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం దుగ్గిరాలలో జెడ్పీ బాలుర పాంశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు స్థానిక తహసిల్దార్ ఐ సునీత తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎన్నికల్లో 286,287,288 పోలింగ్ కేంద్రాల్లో2,254 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకై ప్రజలు సహకరించాలని కోరారు.

ప్లాస్టిక్‌పై అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రవిజన్ లో భాగంగా సీఎం ఆదేశాల మేరకు సిడిఎంఎ సూచనల మేరకు మార్చి మూడవ శనివారం (మార్చి 14) లోపు థీమ్ సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధం మరియు 120 మైక్రానుల కన్నా తక్కువ గల ప్లాస్టిక్ నిషేధం గురించి శనివారం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యం లో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్. కె. ఇస్మాయిల్, శానిటరీ సెక్రెటరీలు, మేస్త్రీలు పారిశుధ్య సిబ్బంది పట్టణంలోని ప్లాస్టిక్ హోల్సేల్ షాపుల వద్ద తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణ ప్రజలు సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వాడకుండా మరియు 120 మైక్రానుల కన్నా తక్కువ గల ప్లాస్టిక్ నిషేధించారు. జ్యూట్ బ్యాగులు క్లాత్ బ్యాగులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

వరికెపూడిశెల నిర్మాణంపై రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-వినుకొండ : వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి రానున్న అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించి పనులు మొదలు పెట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. స్థానిక సీపీఎం కార్యాలయం లో శనివారం పిడిఎం జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ వలీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న అసెంబ్లీ సమావేశాలలో వరికెపూడిశెల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వంపై అందరూ ఒత్తిడి తేవాలని ఆయన అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. 70 ఏళ్లకు పైగా దొమ్మర్ల గొంది లిఫ్ట్ ఇరిగేషన్ కోసం, తదుపరి వరికపూడి సెల ప్రాజెక్టు కోసం బొల్లాపల్లి, ఎగువ పల్నాడు ప్రజలు పోరాడుతున్నారని, ఈనెల 28న ప్రవేశ పెట్ట బోయే బడ్జెట్ సమావేశంలో వరికపూడి సెల ప్రాజెక్టుకు

నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టేలా ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కృషి చేయాలని కోరారు. ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోట నాయక్ మాట్లాడుతూ. బొల్లాపల్లి మండలం తాగునీరు, సాగునీరు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఈనెల 28 న జరిగే ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వరికిపూడిసెల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు వెంటనే మొదలు పెట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ లక్ష్మణరావు వచ్చి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ రైతు సంఘం నాయకులు తోట ఆంజనేయులు, న్యాయవాది సిఎస్ఎల్ మూర్తి, న్యాయవాది లూకా, వైయస్సార్ పార్టీ అధికార ప్రతినిధి ఎంఎన్ ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు రూబెన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వీరాంజనేయులు, సంగారా బేరి సంఘం నాయకులు ఆర్ కృష్ణ నాయక్, వరికపూడిసెల సంఘం ప్రధాన కార్యదర్శి రాంజీ నాయక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే హనుమంత్ రెడ్డి, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, సీపీఎం నాయకులు బొంకూరు వెంకటేశ్వర్లు, గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు బి శ్రీను నాయక్, కార్మిక సంఘం నాయకులు ఎస్కే ఫిరోజ్, మాల మహానాడు నాయకులు ప్రసంగించారు.

ఆరోగ్య భీమాపై హర్షం

విశాలాంధ్ర-వినుకొండ : కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ఆరోగ్య భీమాని ఏప్రిల్, మే , నెల నుండి అమలు పరచాలని పేపర్లో ప్రకటించిన విధంగా పేదలకు ఇన్సూరెన్స్ మోడ్లో రెండు లక్షలు ఉచితంగా ఆరోగ్య భీమా విధానాన్ని అమలు పరచాలని అదేవిధంగా హైబ్రిడ్ మోడ్లో 25 లక్షల వరకు ఉచిత వైద్యం ప్రతి కుటుంబానికి అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర దళిత ,గిరిజన కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య, రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బజ్జి స్వాగతించారు. ఒక ప్రకటనలో ఆయన తెలుపుతూ. ముందుగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న2100 ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం మరియు, ఉద్యోగ భద్రత, క్యాడరు, కల్పించాలని పథకం ప్రవేశపెట్టి ముందు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘ నాయకులతో ముందుకు చర్చించి మా యొక్క సార్థక బాధలను గ్రహించి మాకు రావలసిన ఉద్యోగ భద్రత శాలరీ పెంపు ఆరోగ్య భీమా విధానంలో వెళుతున్న సందర్భంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో

మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: మండలంలో పెద్దఎత్తున సాగుతున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని సమాచారహక్కు చట్టం ప్రజావేదిక జిల్లా సమన్వయ కర్త నిగామాను సూరిబాబు డిమాండ్ చేశారు. మండలంలోని కొండపర్వ, తాతకుంట్ల, కలగర గ్రామాల్లో అధికార టీడీపీ నేతల ఆధ్వర్యంలో మట్టి మాఫియా కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. ఈ విషయమై అధికారులకు చేసిన ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతున్నాయన్న విమర్శలు ఉంటున్నట్లు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కలగర పంచాయతీలోని చంద్రమ్మచెరువులో తాజాగా కొనసాగుతున్న మట్టి అక్రమ తరలింపు వీడియోలను ఆయన ఈ సందర్భంగా సామాజిక మాధ్యమాల్లో ప్రదర్శించారు.

హర్షకు వరుణకుమార్ అభినందనలు

విశాలాంధ్ర - పెదపారుపూడి: ఉయ్యూరు మండలం కలువపాముల గ్రామంలో తెరిస్సా ఎడ్యుకేషనల్ అకాడమీలో మూడోతరగతి చదువుతున్న అదిమల్ల హర్ష అనే విద్యార్థికి అబాకస్, వేదిక మ్యాథ్స్ పోటీ లలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయికి ఎంపికైన సందర్భంగా విశ్వం యద్యూటెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విజయవాడలోని మన కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా అభినందించినట్లు ఎం ఆ ఎఫ్ కృష్ణా జిల్లా సీనియర్ నాయకుడు రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో పెదపారుపూడిలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రావెళ్ల మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి కష్టమైన ఇష్టపడి చదువుకుంటే ఉన్నత స్థాయిని అధిరోహించవచ్చునని ఆయన అన్నారు. అలాగే విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని రావెళ్ల వివరించారు.

గుడివాడ టూ విజయవాడ ఆర్అండ్బి రోడ్డుకు పూర్వవైభవం : చలసాని

విశాలాంధ్ర - పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ నుండి భూషణగూళ్ళ గ్రామం ఆర్ అండ్బి రోడ్డుకు మరమ్మత్తుల నిమిత్తం పనులు ప్రారంభించినట్లు టీడీపీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ గుడివాడ నుండి పెదపారుపూడి, మానికొండ మీదుగా విజయవాడ వెళ్ళుతున్న ఆర్అండ్బి రహదారి నిత్యం రద్దీగా ఉంటుందని, కొన్ని సంవత్సరాలుగా రోడ్డు శిథిలమై కనీసం ద్విచక్ర వాహనాలు కూడా నడపలేని పరిస్థితులు ఉన్న విషయం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకెళ్లామని, ఆయన ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లిన కొద్ది రోజులలోనే రోడ్డు మరమ్మత్తుల నిమిత్తం ప్రత్యేక నిధులు వెచ్చించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

ఆలపాటికి మద్దతుగా టీడీపీ నేతల ప్రచారం

విశాలాంధ్ర - చల్లపల్లి: కృష్ణా.. గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్(రాజా) విజయం కోరుతూ శనివారం చల్లపల్లిలో టీడీపీ నేతలు విస్తృ తంగా ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధా న్యత ఓటును ఆలపాటి రాజాకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, టీడీపీ నేతలు రావి చిట్టి, కొడాలి మురళి, బోలెం నాగమణి, పోతుమర్తి నాగమణి, షేక్ నబీ ఖోరి, షేక్ సిలార్, బావిశెట్టి కనకదుర్గ పాల్గొన్నారు.

ఆలపాటి గెలుపే లక్ష్యం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర - పెడన : కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయంతోగెలవబోతున్నారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి విజయాన్ని ఆకాంక్షిస్తూ పట్టణంలోని 4,5, వార్డులలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పట్టభద్రులైన ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆలపాటికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, సాధారణ ఎన్నికల్లో కూటమికి ఏ విధంగా అయితే మెజార్టీ ఇచ్చారో పట్టభద్రుల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతు ఇచ్చి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తొలుత భారతదేశ మాజీ విద్యాశాఖ మంత్రి, మాజీ రాష్ట్రపతి స్వర్గీయ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి కృష్ణ ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, కృష్ణాజిల్లా శిష్ట కర్ణం సంక్షేమ సంఘం అధ్యక్షులు వీణం. శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి హమీదుల్లా, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ,కమ్మగంటి వెంకటేశ్వరరావు, పరసా. సూర్యనారాయణ,వేలికట్ల ప్రసాద్, తమ్మా.భీమయ్య, బెజవాడ నాగరాజు, పరసా. జితేంద్ర, అబ్దుల్ ఖదీర్, కూటమి నాయకులు పాల్గొన్నారు

మహిళా సంఘాలు పొదుపు పెంచుకోవాలి

విశాలాంధ్ర- పమిడిముక్కల: యూనియన్ బ్యాంక్ పరిధిలోని డ్వాక్రా సంఘాలు వారి ఖాతాలో పొదుపు పెంచుకోవాలని, ఇచ్చిన రుణాలను సకాలంలో చెల్లించాలని యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ తాతాజీ అన్నారు. పమిడిముక్కల జీవన స్రవంతి మహిళా సమాఖ్య భవనంలో కృష్ణాపురం, వీరంకిలాకు బ్యాంకు శాఖలకి సంబంధించిన డ్వాక్రా మహిళలకు రుణ మేళా పై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ బ్యాంకు ల ద్వారా మహి ళా సంఘాలు ఆర్థిక సాధికారత సాధించాలని బ్యాంకు భాగస్వా మ్యం తో తీసుకునే రుణాల సద్వినియోగంపై అవగాహన కల్పిం చారు. బ్యాంకు ఉత్పత్తులు "లక్షపతీ దీదీ" సిసిఎల్ లోన్ లు విరివిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాధికారి చంద్రశేఖర్ బ్యాంకు శాఖాధికారులు ఆర్.రాకేష్ (కృష్ణాపురం) ఎస్.భూపాల్ (వీరంకిలాకు) సి.సి.ప్రభావతి వి.ఓ.లు సంఘ సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల నివేదికను అందించాలి

- మున్సిపల్ శాఖ రాజమండ్రి ప్రాంతీయ ఉపసంచాలకులను కలిసిన చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి

విశాలాంధ్ర - నందిగామ : నందిగామ మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలకు నివేదికను త్వరితగతిన అందించాలని మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి కోరారు శనివారం స్థానిక బాబు జగజీవన్ రావ్ కమ్యూనిటీ హాల్లో జరిగిన కమిషనర్ల సమావేశానికి విచ్చేసిన మున్సిపల్ శాఖ రాజమండ్రి సిహెచ్ నాగ నరసింహారావును ఆమె మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిగామ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్ని విధాలుగా ముందుకు వెళ్తున్నారని దానికి తమ వంతు సహాయ సహకారాలు త్వరితగతిన అందించాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలపై నివేదిక అందించుటలో తోడ్పాటు చేయాలని ఆమె కోరారు..

మొవ్వలో 8న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - కూచిపూడి : రాజీమార్గమే రాజమార్గం ధ్యేయంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి8వ తారీఖున నిర్వహించే జాతీయ లోకదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి.పి.రాజన్ ఉదయ్. ప్రకాష్ కోరారు. శనివారం ఆయన అందించిన వివ రాలు ప్రకారం రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మరియు అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చునని వివరిస్తూ కక్షిదారులు తమ న్యాయవాదులను సంప్రదించి లోకదాలత్ సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

చెత్త సేకరణ పై ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర - కంచికచర్ల : మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శని ఆదివారాలలో చెత్త ఏరివేత పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కార్యదర్శి వి. వనిత తెలిపారు. గ్రామంలో చెత్త సంపద కేంద్రం పనిచేస్తుందని ఆ చెత్తను అక్కడికి చేరవేసే విధంగా ఏర్పాట్లు చేశామని ఇంటింటికి తిరిగి అవగాహన పెంచేలా తడి పొడి చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రంలో వేస్తామని అక్కడ సేంద్రీయ ఎరువు తయారవుతుందన్న అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తం గా జరిగే ఈ డ్రైవ్ లో ప్రతి శని ఆదివారాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజ్కుమార్, ఉప సర్పంచ్ అమర్నాథ్, ఎంపిటిసి, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక

విశాలాంధ్ర - నందిగామ : అపరిచిత వ్యక్తులు, గుర్తు తెలియని వారు ఎవరైనా మీ ప్రాంతాలలో అనుమానస్పదంగా తిరుగుతు న్నట్లయితే నందిగామ పోలీసులకు సమాచారం అందించాలని నంది గామ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కేవిఎల్ నాయుడు శనివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు ఆడియో మెసేజ్ ద్వారా సమాచారాన్ని అందిస్తూ తాళాలు వేసిన ఇళ్లతోపాటు, ఒంటరిగా ఉన్న ప్రదేశాలలో ఇళ్లలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వారు ఎవరైనా మీ ప్రాంతాల్లో సంచరించినట్లయితే వెంటనే నందిగామ పోలీస్ వారికి సమాచారం అందించాలని, విలువైన వస్తువులు, నగదు వీలై నంతవరకు బ్యాంకులలో భద్రపరుచుకోవాలని సూచించారు.

తడి, పొడి చెత్త సేకరణ పై అవగాహన

విశాలాంధ్ర - కంచికచర్ల: పట్టణంలోని తడి చెత్త ,పొడి చెత్తపై కంచికచర్ల గ్రామ ప్రజలకు అవగాహన నిమిత్తం డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ వారు శనివారం కంచికచర్ల గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్తను, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి తీసుకువెళ్లాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి శ్రీ బి శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనే సుప్రజ్ఞ - 2025

విశాలాంధ్ర -పెనమలూరు : విద్యార్థులలో దాగున్న జ్ఞానాన్ని మానవాళికి ఉపయోగపడే విజ్ఞానంగా గుర్తించే ప్రదర్శనే సుప్రజ్ఞ -2025 అని సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు ఎం రాజయ్య అన్నారు. కానూరు సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీ నందు సుప్రజ్ఞ - 2025 అనే జాతీయ స్థాయి సాంకేతిక సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా రెండవ రోజు శనివారం సాహిత్యం, నృత్యం, గానం, సృజనాత్మక రచన, సమూహ చర్చలు, వాదవివాదం, కవిత్వం తదితర విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించారు. ఈ ఉత్సవంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను భవిష్యత్తు అవసరాలకు వినియోగించాలని ఎం రాజయ్య కోరారు. వివిధ విభాగాల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం, సర్టిఫికెట్లు, ట్రోఫీల ప్రధానం కార్యక్రమం విద్యార్థులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఏవి రత్న ప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, బి పాండురంగారావు, డి వెంకట రావు, ఎం పద్మజ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిష్టామహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - చల్లపల్లి : స్థానిక పదమరవీధి జెండు చెట్టు బజారులో శ్రీరాఘవరపు వెంకటకృష్ణమ్మ జానకి రామాలయ ప్రతిష్టామహోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శనివారం వివిధ పూజా కార్యక్రమాలు డా. కనుమళ్ల రామకృష్ణశాస్త్రి, రూపరాజు విజయ్ కుమార్ శర్మల నేతృత్వంలో శాస్త్రోక్తంగా జరిగాయి.

విశాలాంధ్ర

కాచి చల్లార్చిన నీటిని చిన్నారులకు తాగించండి

విశాలాంధ్ర - పెదపారుపూడి: అనేక వ్యాధులను దూరంగా ఉంచడానికి కాసి చల్లార్చిన నీటిని చిన్నారులకు త్రాగించాలని ఎంఈఓ 2 సురేష్ శనివారం అన్నారు. మండల కేంద్రమైన పెద పారుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అంగనవాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం నాలుగవ రోజు జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ 2 మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాల ద్వారా పౌష్టికరమైన ఆహారం అందించడంలో భాగంగా చిన్నారుల ఆరోగ్య స్థితి గతులను తెలుసుకొని కాచి చల్లార్చిన నీటిని త్రాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్పిలు శివశంకర్, శ్రీదేవి, నాగజ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ కుమారి, శివ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు : ఎంపీపీ

విశాలాంధ్ర - పెదన: ఈ వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం అధికారులతో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎటువంటి చర్చలు, తీర్మానాలు, ప్రతిపాదనలు, ఆమో దాలు, ప్రసంగాలు లేకుండానే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదా సీదాగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేష్, ఈఓపిఆర్డి బాలకృష్ణారావు, ఎంఈవో-2 వై. వి.హరనాథ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు

కల్వపాములలో కళ్యాణమండపం ప్రారంభం

విశాలాంధ్ర - ఉయ్యూరు : మండలంలోని కల్వపాముల గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో అభివృద్ధిచేసిన కళ్యాణ మండపాన్ని, దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను ఆదివారం ఉదయం ప్రారంభించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లంకి బాబా కోటేశ్వరావు తెలిపారు. పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్‌తో పాటు వెల్లంకి హోమ్ ఫుడ్స్ తరపున చైర్మన్ కోటేశ్వరావు దంప తులు పలువురు గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని ఆయన చెప్పారు. తెల్లవారుజామున దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కెబిసి హైస్కూల్‌లో స్కౌట్ థింకింగ్ డే

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్: స్థానిక కెబిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కౌటు ఉద్యమ ప్రారంభకుడు బేడెన్ పవెల్ జన్మదినోత్సవం థింకింగ్ డే నిర్వహించారు. బేడెన్ పవెల్ చిత్రానికి స్కౌటు ఉపాధ్యాయుడు దారం. ప్రసాద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు కానూరు ఆశ్రమంలోని వృధ్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఎస్తేరు రాణి, స్కౌటు గైడులు పాల్గొన్నారు.

అందుబాటులోకి టాటా సఫారి ప్రీమియం ఎడిషన్

విశాలాంధ్ర - విజయవాడ : ప్రముఖ ఎస్యూవీ తయారీదారు టాటా సఫారీ వాహనం అందుబాటులోకి తీసుకువచ్చి 27 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా టాటా మోటార్స్ నుంచి టాటా సఫారి నూతన ఎడిషన్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. 27 ఐకానిక్ సంవత్సరాలను గర్వంగా జరుపుకోవడంలో భాగంగా లగ్జరీ, పవర్ మరియు ప్రత్యేకబోల్డ్ మరియు అధునాతన ఎక్స్క్లూజివ్, లిమిటెడ్ స్టీల్త్ ఎడిషన్‌ను ప్రారంభించిందన్నారు. కేవలం 2,700 యూనిట్లకు పరిమితం చేయబడిన ఈ ప్రీమియం ఎడిషన్ ప్రత్యేకమైన, అత్యుత్తమ ఎస్ యూవీ సౌందర్యాన్ని పునర్నిర్వచించే హ్యారియర్, సఫారి రెండింటిలోనూ అందుబాటులో ఉంటుందన్నారు. . కేవలం కొన్ని యూనిట్లు మాత్రమే అమ్మకానికి ఉండటంతో, స్టీల్ ఎడిషన్ కోసం బుకింగ్స్ ఈ రోజు నుండి ఆన్‌లైన్‌లో మరియు దేశవ్యాప్తంగా మా డీలర్‌షిప్‌లలో ప్రారంభమవుతాయని చెప్పారు.

9వ రోజు ఆర్టీసీ కార్మికుల రిలే దీక్షలు

విశాలాంధ్ర - ఉయ్యూరు : న్యాయమైన డిమాండ్ల కోసం స్థానిక ఆర్టీసీ డిపో వద్ద కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 9వ రోజుకు చేరాయి. కేంద్ర కార్యాలయ సర్క్యులర్ కు వ్యతిరేకంగా ఉయ్యూరు డిపోలో జరిపిన చార్ట్ కౌన్సిలింగ్ ప్రక్రియ రద్దు చేయవలసిందిగా, 60 మంది కండక్టర్లు, డ్రైవర్ల యొక్క రిప్రజెంటేషన్లను పరిగణలోకి తీసుకోవాలని, నిబంధనలకు విరు ద్ధంగా నోటీసు బోర్డును మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ చార్జిషీట్లు పనిష్మెంట్లు రద్దు చేయాలని, 1/19 సర్క్యులర్ అమలు చేయా లని, సంసథను నష్టపరిచే విధంగా అవసరానికి మించి వాడుతున్న ఓడిలను రద్దు చేయాలని, సీనియార్టీ ప్రకారం ఓడిలను కేటా యించాలని, 10 సంవత్సరాలకి పైగా జరగని ఎడిసి షఫ్లింగ్ జరిపించాలని, గ్యారేజ్ నందు అవస రమైన స్పేర్ పార్ట్స్ అండ్ టూల్స్ ఏర్పాటు చేయా లని, మెకానిక్ లకు హెల్పర్స్‌ని ఏర్పాటు చేయా లని, వెహికల్ కండిషన్ మెరుగు పరచాలని, దీర్ఘకా లికంగా పరిష్కరించబడని సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం డిపో కమిటీ ప్రెసిడెంట్ కె ఎస్ రావు (డ్రైవర్) ఆర్గనై జింగ్ సెక్రటరీ టివిఆర్. ప్రసాద్ (డ్రైవర్), "రిలే ఫాస్ట్" దీక్షలో కూర్చున్నారు. రాష్ట్ర కార్యదర్శి రావి సుబ్బారావు దీక్షా కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ జిల్లా జాయింట్ సెక్రటరీ సురేష్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ మల్లే శ్వర నాయక్, ఆటోనగర్ డిపో కార్యదర్శి ఎంఎన్ రావు, పబ్లిసిటీ సెక్రటరీ హుస్సేన్, డ్రైవర్ అసోసి యేషన్ సెక్రటరీ నాన్న య్య, డెలిగేట్ ప్రసాద్ , సభ్యులు కేఆర్ ప్రసాద్, పిఎన్బిఎస్ సిసిఎస్ డెలిగేట్ సుబ్బారావు, కృష్ణా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి రాంబాబు, ఉయ్యూరు డిపో కార్యదర్శి పిఎం కృష్ణ, కోశాధికారి బిఎస్ రావు, పబ్లిసిటీ సెక్రటరీ షఫీ, కమిటీ మెంబర్స్ ఉమర్, శ్రీలత , ఎల్ ఎస్ రావు , కిషోర్ , సభ్యులు శివగంగ, భాగ్యలక్ష్మి, అన్నామణి, శాంతి కార్యక్ర మానికి హాజరయ్యారు.

పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

ఘనంగా శారదా జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : విద్యార్థులు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే ఏ రంగంలో ఆయన అద్భుత విజయాలు సాధించవచ్చని ప్రముఖ కొరియోగ్రాఫర్, నంది అవార్డ్ గ్రహీత శేఖర్ మాస్టర్ అన్నారు. గాంధీనగర్‌లోని శారద జూనియర్ కళాశాల గోల్డెన్ జూబిలీ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథి, కళాశాల పూర్వ విద్యార్థి శేఖర్ మాస్టర్ తన కళాశాల మధుర స్మృతులను విద్యార్థులతో పంచుకున్నారు. విజయవాడ నగరంలో శారద కళాశాల అంటే ఎంతో ప్రతిష్ఠ ఉందని అన్నారు. ఆనాడు శారద కళాశాలలో సీటు సాధించి ఇంటర్ విద్యా పూర్తి చేసినట్లు తెలిపారు. శారద కళాశాల గడిచిన 50ఏళ్లలో ఎంతో మంది విద్యార్థులకు చదువు చెప్పి నేడు 50 సమత్సరం పూర్తి చేసుకోవడం అభినందనీయమని అన్నారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామ నారాయణ మాట్లాడుతూ తమ కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎంతో మందికి ఉన్నత విద్యని అందించినట్లు తెలిపారు. వచ్చే విద్యాసమత్సరం నుండి కమ్యూనికేషన్ స్కిల్స్ ల్యాబ్ తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో మంచి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. టి.ఆర్. జిల్లా డిస్ట్రిక్ట్ వొకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సి.సత్యనారాయణ రెడ్డి.,శారద జూనియర్ కళాశాల కరెస్పాన్ డెంట్ ఎస్. ఎస్. వర ప్రసాద్.,శారద ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు పేర్ల శ్యామ్ , కనకదుర్గ దేవాలయం ఆచార్యులు విష్ణు భట్ల శివ ప్రసాద శర్మ , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్రీధర్ పాల్గొన్నారు.

చివరి రోజు భక్తులతో కిక్కిరిసిన వీరమ్మ తిరునాల

విశాలాంధ్ర - ఉయ్యూరు : పదిహేను రోజులు పాటు అంగరంగ వైభవంగా జరిగిన ఉయ్యూరు వీరమ్మ తిరణాల చివరి రోజు అయిన శనివారం భక్తులతో కిక్కిరిసింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.పోలీస్ శాఖ అదనపు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఆలయ నిర్వహకులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శనివారం అర్ధరాత్రి అమ్మవారు తిరిగి తమ మెట్టినింటికి ఊరేగింపుగా ఆదివారం ఉదయాన్నే చేరుకుంటుంది. వారు ఇచ్చే సారి కార్యక్రమం శనివారం అర్ధరాత్రి ప్రత్యేకంగా ఉంటుంది ఈ కార్యక్రమానికి ఇచ్చేందుకు వేలాదిమంది వేచి ఉంటారు.

పీఎం మత్స్య సంపద యోజన పథకంవినియోగంపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాలులో శనివారం జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు వారి సహకారంతో మత్స్య శాఖ ఆధ్వర్యం లో మత్స్యకారులు, ఆక్వారైతులకు ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహయోజన పథకం వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్, ఈ శ్రమ్ వంటి పోర్టల్ ద్వరా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, తద్వారా అర్హులైన వారు పతకాల్లోని ప్రయోజ నాలను పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. 2025 మార్చి 31 కి ఆర్థిక సంవత్సరంతో పథకం ముగిసే అవకాశం ఉండటంతో ఆలోపు గ్రామ మత్స్య సహాయకుల సహకారంతో లబ్దిదారులను గుర్తించి పోర్టల్ తో పేర్లను నమోదుచేయించి పతకాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రైతులకు అండగా
ప్రభుత్వ ఉద్యాన శాఖ

విశాలాంధ - ఎ.కొండూరు : రైతులకు అండగా ప్రభుత్వ ఉద్యానశాఖ ఉంటుందని ఎ.కొండూరు మండలం ఉద్యాన శాఖా ధికారి నరేంద్ర తెలిపారు. శనివారం ఆయన ఎ.కొండూరులో విలేకరులతో మాట్లాడుతూ మార్కెటింగ్ శాఖ కమీషనర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ టమోటా పండిస్తున్న రైతులకు సరైన మార్కెట్ ధర లేకపోతే ఉద్యాన శాఖ, మార్కెటింగ్ శాఖ వారు కలసి టమోటా పండించిన రైతులకు ఉచితంగా ఎటువంటి నియమాలు లేకుండా రైతు బజార్‌లో అమ్ముకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని,ఒక వేళ రైతులు అమ్ము కోలేని పరిస్థితి లో వారు కాకపోతే వారి తరుపున ఎవరో ఒక వ్యక్తిని నియమించుకొని అమ్ముకోవచ్చున్నారని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తో జరిగిన సమీక్షా సమావేశంలో ఉద్యాన శాఖ మార్కెటింగ్ శాఖ వారికి మౌఖిక ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఇందులో కూరగాయలు పంట పండించిన ఏ రైతు కూడా నష్ట పోకూడదని, మనకు దగ్గరలో ఉన్న రైతు బజార్ లైన మైలవరం, తిరువూరులో ఈ ఏర్పాట్లు చేశామని, రైతులు ఆర్ ఎస్ కే సిబ్బందిని గాని, లేదా ఉద్యాన అధికారికి, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్‌కు కలిసి పూర్తిగా సమాచారం అందించగలరన్నారు. రైతు లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఎంఎస్ఎంఈపై సర్వే

విశాలాంధ్ర - చందర్లపాడు : మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో శనివారం ఎంఎస్ఎంఈ పై అధికారులు సర్వే నిర్వహించారు. దీనిపై అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, ట్రేడింగ్ లైసెన్స్ ఉన్న వ్యాపారస్తులకు లోను మంజూరుకు ముందస్తుగా ఎం ఎస్ ఎం ఈ సర్వే తప్పనిసరి తద్వారా లోన్ సౌక ర్యం సులువవుతుందని తెలిపారు. గ్రామంలో పలు దుకాణాలను ఈఓ పి ఆర్ అండ్ ఆర్ డి చందర్లపాడు పంచాయతీ కార్యదర్శి ముప్పాళ్ల, సచివాలయం సిబ్బంది పరిశీలించి యజమానులతో సర్వే పై అవగాహన కల్పించి, విధానాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేను ప్రతి ఒక్క ట్రేడ్ లైసింగ్ ఉన్న వ్యాపారస్తులు సద్వినియోగించుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే సచివాలయ కేంద్రాల్లో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

దయాబెటిక్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వారం రోజుల వ్యవధిలో 470 మందికి ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): పేద, మధ్యతరగతి ప్రజల కోసం శ్రీ భవాని హాస్పిటల్లో ఈ నెల 15 తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత దయాబెటిస్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తోందని శ్రీ భవాని హాస్పిటల్ కి చెందిన వైద్య బృందం తెలియజేసింది. శనివారం సాయంత్రం భవానీపురంలోని శ్రీ భవాని హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు వైద్యులు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో తాము చేస్తున్న పరీక్షల్లో పలువురు పేషెంట్లకు వివిధ రకాల వ్యాధులు ఉన్నట్లు కూడా గమనించామన్నారు. దీనిపై వారికి సంబంధిత వైద్య నిపుణులు చేత వైద్య సలహాలు ఇప్పించడం జరిగిందని వారు చెప్పారు. శ్రీ భవాని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ళ చంద్రశేఖర్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరం లో ప్రతి ఒక్కరికి 2000 రూపాయల విలువైన ఉచిత రక్త పరీక్షలు, ఎక్స్ రే తదితర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. శ్రీ భవాని హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందజేస్తున్నామని, అన్ని అడ్వాన్స్డ్ సర్జరీలు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. భవానిపురం ప్రాంతంలో కేత్ లాబ్, డయాలసిస్ సౌకర్యం కలిగిన ఏకైక హాస్పిటల్ తమదేనని చెప్పారు. ఇప్పటికే అందిస్తున్న వైద్య సేవలతో పాటుగా యూరాలజీ, పల్మనాలజీ, దయాబెటాలజీ కు సంబంధించిన ఫుల్ టైం వైద్య సేవలను కూడా ప్రారంభించినట్లు వివరించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ఉచిత ఓపిని దయాబెటిక్ పేషెంట్లకు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్ ,చీఫ్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ ఎన్ పి. దిలీప్ కుమార్, డాక్టర్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు అందిన 12 గంటల్లో పోయిన టు వీలర్ బైక్‌ను గుర్తించిన పోలీసులు

విశాలాంధ్ర టౌన్ - మచిలీపట్నం : చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో కె. ఆంజనేయులుకు సంబంధించిన యమహా ఎపి 39 కెఎం 5676 బైకును దొంగిలించారని ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన చిలకలపూడి సిఐ నబీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి దొంగతనానికి గురైన బైకును 12 గంటల్లో గుర్తించారు. దీంతో ఎస్సై సుబ్రహ్మణ్యం, హెచ్‌సి 1494 కు బాధితులు ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎస్పీ గంగాధరరావు

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఎస్పీ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న ప్రతి రికార్డును పరిశీలించి దానికి సంబంధించిన సమాచారాన్ని డిఎస్‌పి, సిఐ లను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్క సిబ్బందితో మాట్లాడి విధి నిర్వహణలో ఉన్న సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని, దానికి అనుగుణంగా స్టేషన్ నిర్వహణ ఉండాలని సూచించారు. సమస్యతో వచ్చిన ప్రజలు ఫిర్యాదు చేసే సమయంలో వారితో మర్యాదపూర్వకంగా మెలుగుతూ స్నేహపూర్వక పోలీసింగ్ అందించేలా వారితో మెలగాలన్నారు. హనుమాన్ జంక్షన్ కూడలి వద్ద నిత్యం వాహన రాకపోకలతో ట్రాఫిక్ తో రద్దీగా ఉండే ప్రాంతం కనుక దానికి అనుగుణంగాసిబ్బంది విధులు కేటాయిస్తూ, ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని తెలిపారు.

ఓటర్లకు సహకారం అందించాలి

- ప్రతి ఓటరు ఓటు వేసేలా చూడాలి
- కూటమి నాయకులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన

విశాలాంధ్ర - చల్లపల్లి : ప్రతి ఓటర్ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా శ్రద్ధ వహించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం చల్లపల్లిలో టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు స్వగృహంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం కూటమి నాయకుల సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ఓటర్లను కలవడంతో పాటు, దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు ప్రతి ఒక్కరూ పోలింగ్ రోజు తమ మండల కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లోని ఓటర్లు సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేందుకు ఏమైనా ఇబ్బందులు ఉంటే గమనించి ఎప్పటికప్పుడు ఓటర్లకు సహకారం అందించాలని సూచించారు. ఉద్యోగ, వ్యాపార రీత్యా ఇతర పట్టణాలు, నగరాల్లో ఉంటున్న ఓటర్లు కూడా పోలింగ్ రోజు తమ మండల కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీ ఘోరీ, టీ.ఎన్.టీ.యూ.సీ రాష్ట్ర నాయకులు రావి చంద్రశేఖర్, నీటి సంఘం అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, జనసేన పట్టణ అధ్యక్షులు వీరబాబు, ఆసుపత్రి డైరెక్టర్ కనకదుర్గ, మాజీ ఎంపీటీసీ కొడాలి మురళీ, జనసేన నియోజ కవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, టీడీపీ నాయకులు మోర్ల ప్రసాద్, మేడికొండ రవి బాబు, మేడికొండ విజయ్, తాతా ప్రదీప్, జనసేన నాయకులు అడపా రవి పాల్గొన్నారు.

స్పా ముసుగులో హైటెక్ వ్యభిచారం

- 10మంది మహిళలు, 11 మంది విటులు అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడలో వ్యభిచారం గుట్టు రట్టైంది. వెటర్నరీ కాలనీలో స్టూడియో 9 యూట్యూబ్ ఛానల్ పేరుతో బోర్డు పెట్టి స్పా సెంటర్ నడిపిస్తున్న నిర్వాహకులు అందులోనే గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నడిపిస్తున్నారు. స్థానికుల సమాచారంతో వెటర్నరీ కాలనీ సర్వీస్ రోడ్డులో స్టూడియో9 స్పా పై సిబ్బందితో కలిసి దాడులు చేశారు. యూట్యూబ్ ఛానల్ ముసుగులో స్పా సెంటర్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. 10 మహిళలు, 11 మంది విటులను అదుపులోకి తీసుకున్నారు. మహిళలంతా ఇతర రాష్ట్రాలకు చెందినవారుగా గుర్తించినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మహిళలను హోమ్‌కు తరలించి, నిందితులను అరెస్టు చేశారు.

మసాజ్ సెంటర్లతో యువతులు జాగ్రత్తగా ఉండాలి :

- మాచవరం సీఐ ప్రకాష్

మసాజ్ సెంటర్లతో యువతులు జాగ్రత్తగా ఉండాలని మాచవరం సీఐ ప్రకాష్ అన్నారు. ఉపాధి కోసం మసాజ్ సెంటర్లకు వెళ్తుంటే వారిని వ్యభిచారం కూపంలోకి లాకుతున్నారని చెప్పారు. యువతులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు వహించాలని అన్నారు. విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు స్టూడియో9 అనే యూట్యూబ్ ఛానల్ పేరుతో స్పా సెంటర్ నిర్వహిస్తున్నారని స్థానికుల సమాచారంతో దాడులు చేశామని చెప్పారు. స్టూడియో 9లో హైటెక్ టెక్నాలజీ నిర్వహిస్తున్నారన్నారు. లోపలికి వెళ్లడానికి లాక్ సిస్టం ఉంటుందని, బయట ఎవరూ వచ్చిన కనపడుతోందన్నారు. గతంలో దాడులు చేసిన ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. దాంతో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలిపెట్టామన్నారు. ఇసారి పక్కా సమాచారంతో దాడులు నిర్వహించామన్నారు. లోపలికి వెళ్లి పూర్తి ఆధారాలతో వీడియోలు తీశామన్నారు. మహిళలంతా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీకి చెందిన వారిగా గుర్తించామన్నారు. వీరికి నెలకు లక్షల్లో ప్యాకేజీ ఇచ్చి మసాజ్ పేరుతో పనుల్లో తీసుకువస్తారని చెప్పారు. వీరందరికీ చలసాని భార్గవ్ అనే వ్యక్తి జీతం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం భార్గవ్ పరారీలో ఉన్నాడని అన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

- 78 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - విజయవాడ క్రైం: అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. మహారాష్ట్రకు చెం దిన శేషారావు అదే రాష్ట్రానికి చెందిన సచిన్ కద్మ్ అనే కాంట్రాక్టర్ వద్ద కొంత కాలంగా పని చేస్తున్నాడు. ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశతో యజమాని సచిన్ కద్మ్ చెప్పిన మాటలు విని విశాఖపట్నం నుంచి కర్నాటకకు గంజాయిని తరలించేందుకు సిద్ధం అయ్యాడు. రైలు మార్గంలో విశాఖపట్నం చేరుకుని అనకాపల్లికి చెందిన శంకరావు, నర్సీపట్నంకు చెందిన రవి కుమార్‌తో మాట్లా డి అయిల్‌తో నింపిన ట్యాంకలను కర్నాటకలో డెలివరి ఇవ్వాలని చెప్పారు. అయిల్ ట్యాంకలను అశోక్ లైలాండ్ దోస్త్ వాహనంలో ఎక్కించుకుని విశాఖ పట్నం నుంచి హైదరాబాద్ వైపు నుంచి కర్నాటకకు బయలుదేరాడు. టాస్క్ ఫోర్స్ పోలీసులకు వచ్చిన సమాచారంతో విజయవాడ ఇన్నర్ రింగ్ రోడ్డు వద్ద పోలీసులు ఆవాహనాన్ని తనిఖీ చేశారు. సుమారు 78 కేజీల గంజాయి, వాహనాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు. ఎవరూ గుర్తించలేని విధంగా ఆయిల్ ట్యాంక్‌లో ప్రత్యేక ఆరాలను ఏర్పాటు చేసి గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారు. కీలకంగా వ్యవహరించిన టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీధర్ కుమార్, శ్రీనాగ శ్రీనివాస్, గుణదల సీఐ శ్రీనివాసరావు, సిబ్బందిని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖర బాబు అభినందించారు.

CHANGE OF NAME

I, PILLA JYOTHI (Old Name), W/o Banka Appala Raju, D.No. 5-2-14, Durgasi Ramulu Street, Chittinagar, Vijayawada, NTR District - 520001. I have changed my name to BANKA RAMYA JYOTHI (New Name). Hence forth I will be known as BANKA RAMYA JYOTHI

డాక్యుమెంట్స్ పోయినవి

కొల్లూరి రమేష్ బాబు, తండ్రి: కొల్లూరి సోమేశ్వరరావు & శ్రీమతి దిరిశం పద్మజ్యోతి, భర్త: డి. సుదర్శనరావు స్వాధీన హక్కు భుక్తములతో విజయవాడ టౌన్, క్రీస్తురాజపురం పరిధిలోని మునిసిపల్ డోర్ నెం.53-4-73, య ఎలిగెన్సీ, ఆర్‌పి టవర్స్ ఎదురుగా నివసించుచున్నాను.

నేను ది:15-12-2024 ఆదివారం నాడు విజయవాడ బస్టాప్ దగ్గర నా యొక్క ఒరిజినల్ టైటిల్ డీడ్స్ మరియు లింకు డాక్యుమెంట్స్ యొక్క నెంబర్లు:8482/2021 ను పోగొట్టుకొని ఉన్నాను, ఎంత వెతికిన దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల నన్ను సంప్రదించగలరు.

ఇట్లు: కాపుదాసి జ్యోతి, అడ్వకేట్
యన్‌వికెఆర్ టవర్స్, షాపు నెం.3,
సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజ్ దగ్గర, విజయవాడ
తేది:22-02-2025
ప్రదేశం: విజయవాడ
సెల్: 9347434031

CHANGE OF NAME

I, VELURI VENKATESWARLU (Old Name), S/o. Veluri Tirupataiah, Resident of Door No.59-2-247, Redla Bazar 2nd Line, Near Jenda Chettu, Tamma Ranga Reddy Nagar, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as VELURI VENKATESWARA REDDY (New Name) S/o. Veluri Tirupataiah. Hereafter my name is known as VELURI VENKATESWARA REDDY (New Name) S/o. Veluri Tirupataiah.

CHANGE OF SURNAME

I, MAHAMMAD MOHISIN AJMI (Old Name), W/o. Shaik Ali Shabbir, Resident of H.No: 2-21, Ganikapudi, Prathipadu MDL, Guntur, Andhra Pradesh, India, PIN - 522019. I have changed my surname and my name is MOHAMMAD MOHISIN AJMI (New Name), W/o. Shaik Ali Shabbir. Hereafter my name is known as MOHAMMAD MOHISIN AJMI (New Name), W/o. Shaik Ali Shabbir.

CHANGE OF NAME

I, ALLURI CHANDRAYYA (Old Name), S/o. Alluri Misaiah, Resident of Door No.19-10-67, Near Municipal Office, Kabela Bazar, Sattenapalli Post and Mandal, Palnadu District - 522403, Andhra Pradesh. I have changed my name as ALLURI CHANDRAIAH (New Name) S/o. Alluri Misaiah. Hereafter my name is known as ALLURI CHANDRAIAH (New Name) S/o. Alluri Misaiah.

విశాలాంధ్ర

కేఎస్ లక్ష్మణరావు గెలుపు ప్రజాస్వామ్యానికి మలుపు

విశాలాంధ్ర - కూచిపూడి : నీతి, నిజాయితీలకు నిలువెత్తు రూపంగా నిలిచిన కె ఎస్ లక్ష్మణ రావు పట్టభద్రులైన ఓటర్లు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు పలువురు పిలుపునిచ్చారు. ఈనెల 27న జరగనున్న కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రస్తుత శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు మద్దతుగా మొవ్వ మండలంలోని శనివారం పలు గ్రామాలలో వివిధ ప్రజాసంఘాలనాయకులు తిరిగి ఆయన తరపున ఓట్లను అభ్యర్థించారు. ధన బలాన్ని కాకుండా ప్రజాసేవనే నమ్ముకుని రాజకీయాల్లో మూడు పర్యాయాలు మండలి సభ్యునిగా ఎన్నికై ప్రజాభిమానాన్ని చూరగొన్న లక్ష్మణ రావు గెలుపు నేడు అనివార్యమని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శీలం నారాయణరావు,పాగోలు రమేష్ బాబు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు అఖిలభారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య సమావేశం

విశాలాంధ్ర - కూచిపూడి : కృష్ణా జిల్లాలోని కూచిపూడి(మొవ్వ మండలం) ఎస్ ఎస్ ఎల్ కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం నుంచి రెండు రోజులు పాటు అఖిలభారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య కేంద్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీజేయుప్రధాన కార్యదర్శి ఏఐఎన్ఈఎఫ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చలాదిపూర్ణచంద్రరావు, ఏపీజేయుకోశాధికారిఆర్.డి. ప్రసాద్ కూచిపూడి లో విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి భారతదేశంలోని పలు రాష్ట్రాల నుంచి సిడబ్ల్యూసి ప్రతినిధులు హాజరవుతారని జాతీయస్థాయిలో జర్నలిస్టులు ముఖ్యంగా గ్రామీణ విలేకరులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పాల సమస్యలపై చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు వారి వివరించారు 23నఏపీ జేఈ గౌరవాధ్యక్షులు, పాత్రికేయులు అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వారు వెల్లడించారు

అవుట్‌సోర్సింగ్ సిబ్బంది జీతాలు వీఎంసీనే చెల్లించాలి

విశాలాంధ్ర - విజయవాడ కార్పొరేషన్ : పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని కాంట్రాక్టు పేరుతో కాంట్రాక్టర్లకు దోచి పెట్టవద్దని, వారి జీతాలను నేరుగా నగరపాలక సంస్థే అందించేందుకు చర్యలు తీసుకోవాలని విజయవాడ మున్సి పల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎన్ చలం అన్నారు. నగరంలోని 2, 3 డివిజన్ల శాని టరీ కార్యాలయాల వద్ద శని వారం కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాల కులకు చిత్తశుద్ధి, నగర ప్రజలు, కార్మికుల సంక్షేమంపై శ్రద్ధ ఉంటే కార్పొరే షన్‌లో పనిచేసే ఔట్సోర్సింగ్ కార్మికులకు కార్పొరేషన్ మాత్రమే జీతాలు చెల్లించాలన్నారు. ఆప్కాస్ రద్దు పేరుతో కార్మిక హక్కులను హరిస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోద న్నారు. పనులు చెప్పేది నగరపాలక సంస్థ, పనులు చేయించుకునేది నగరపాలకసంస్థ, వారిపై అజమాయిషి చేసేది నగరపాలకు సంస్థ కానీ జీతాలు మాత్రం కాంట్రాక్టర్లు చెల్లించటం ఏమిటని, నగరపాలక సంస్థ ఎందుకు చెల్లించదని నిలదీశారు. ఇకనుండి అయినా కాంట్రాక్టు వ్యవస్థకు ఫుల్‌స్టాప్ పెట్టి కార్మికుల జీతాలు నగరపాలక సంస్థే చెల్లించాలని డిమాండ్ చేశారు.

పారిశుధ్య నిర్వహణ పూర్తి స్థాయిలో జరగాలి

విశాలాంధ్ర - విజయవాడ కార్పొరేషన్ : నగరంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా పూర్తి స్థాయిలో జరగాలని ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శనివారం స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శానిటరీ సెక్రెటరీలు, అధికారులు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు పారిశుధ్యంలో మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డ్రోన్ల సర్వేలెన్సుల ద్వారా నగరంలో ఉన్న వ్యర్థాలను గమనించడమే కాకుండా వాటిని సత్వరమే తొలగించేందుకు శానిటరీ సిబ్బంది పై ఆరాతీశారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, వెహికల్ డిపో ఇన్‌ఛార్జ్ ఈతయేసుపాదం, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సోమశేఖరరెడ్డి, బయాలజిస్ట్ సూర్యకుమార్, ఏఎంహెచ్‌వోలు డాక్టర్ బాబుశ్రీనివాస్, డాక్టర్ గోపినాయక్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇనస్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఏపీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ డీకే. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : ఏపీడబ్ల్యూజే 2025 డైరీని శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేసే జర్నలిస్టులందరికి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజే చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ కొనియాడారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపియూడబ్ల్యూజే చేస్తున్న కృషి వెలకట్ట లేనిదన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లగా వాటి పరిష్కారానికి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు పైడిపా ముల అశోక్ కుమార్ జర్నలిస్టుల అక్రిడేషన్ లకు సంబం ధించిన విషయమై కలెక్టర్‌తో మాట్లాడగా అర్హు లైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చల మలశెట్టి రమేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌కుమార్, మచిలీపట్నం నియోజకవర్గం యూనిట్ ప్రధాన కార్యదర్శి ఎంవివి శ్రీరామ్, సీనియర్ నాయకుడు నాగేశ్వర రావు, వి. రమణ, సునీల్, కౌసర్, ప్రకాష్‌రావు, షరీఫ్, సాయి, చక్రవర్తి పాల్గొన్నారు.

గన్నవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం ఏలూరు రేంజ్ ఐజిపి జివివి. అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు కలసి గన్నవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, సిఐ శివప్రసాద్, ట్రాఫిక్ సిఐ పెద్దిరాజు, వెంకట నారాయణ, సిబ్బంది ఐజిపి అశోక్ కుమార్ కు సాదర స్వాగతం పలికారు. సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరిచి, పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించి, ట్రాఫిక్ రెగ్యులేటింగ్ కు సంబంధించి న పరికరాలను పరిశీలించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వ హిస్తున్న ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి, ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి విధి నిర్వహణలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐజిపి అశోక్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమైన కూడళ్ల, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ చేయిస్తూ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బందికి ఎప్పటికప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ పై శిక్షణ తరగతులు నిర్వహిస్తూ, పదవీ విరమణ చేసిన పోలీస్ ఆఫీసర్లతో ముఖ్యమైన సూచనలు చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు. అవసరం మేరకు జరిమానాలు విధిస్తూ హెల్మెట్ ప్రాధాన్యతను తెలపాలన్నారు. గన్నవరం పోలీస్ స్టేషన్ నిర్వహణకు అశోక్‌కుమార్ సంతృప్తిని వ్యక్తపరచారు.

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

విశాలాంధ్ర టౌన్ మచిలీపట్నం : గూడూరు మండలం శారదాయి పేట గ్రామంలో శనివారం నాటుసారాయి అమ్ము తున్న గూడపల్లి చుక్క మ్మను అదుపులోకి తీసు కొని 20 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకు న్నట్టు ఎన్‌ఫోర్సమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. కేసు నమోదు చేసి మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ సిబ్బందికి అప్పగించామన్నారు. ఈ దాడుల్లో ఎం. వసంత్, వినోద్ పాల్గొన్నారు.

సహాయ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్

విశాలాంధ్ర టౌన్ - మచిలీపట్నం : పేదల పక్షాన నిలబడి గడిచిన 9సంవత్సరాల కాలంలో 1700 సేవా కార్యక్రమాలు పూర్తిచేసుకొన్నా సందర్భం గా సహాయ సేవా క్యాంటీన్‌లో పేద ప్రజల మధ్య ఘనంగా కేకు కట్ చేసి కార్యక్రమం చేపట్టారు. సహక రించిన ప్రతి ఒక్క దాతకు సహాయ ఫౌండేషన్ సభ్యు లకు, పెద్దలకు, మీడియా పెద్దలకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా సహాయ ఫౌండేషన్ ఫౌం డర్, చైర్మన్ ఉస్మాన్ భాషా దన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంస్థ అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్ భాషా, మహిళా విభాగం అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ, రామకృష్ణ, సుదా బత్తుల లక్ష్మీ, బడుగు ఉమాదేవి, దుర్గా లక్ష్మీ, ఖాజా, తూము రవీంద్ర పాల్గొన్నారు.

రైతులను ప్రకృతి సేద్యం వైపు ప్రోత్సహించాలి

కలెక్టర్ డీకే. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో డివిజన్, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ పాల్గొన్నారు. 2025 ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను సన్నద్ధం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సంబంధిత అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికి తక్కువ విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులకు మరింత అవగాహన కల్పించి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేలా చూడాలన్నారు. రసాయనిక పద్ధతిలో వ్యవసాయం చేస్తున్న రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ డీపీఎం. పార్థసారథి, వ్యవసాయ, ఉద్యాన శాఖల జిల్లా అధికారులు ఎన్. పద్మావతి, జె. జ్యోతి, మార్ఫ్ ఫెడ్, ఈఎం. మురళీ కిషోర్, మండల వ్యవసాయ ఉద్యాన అధికారులు, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - విజయవాడ: ఈ నెల 27న జరిగే కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు ఎన్టీఆర్ జిల్లాస్థాయిలో పటిష్ట ఏర్పాట్లు చేశామని.. ఇప్పటికే 224 మంది ప్రిసైడింగ్ అధికారులు (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల (ఏపీవో)కు రెండుదశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్నికల జనరల్ అబ్జర్వర్ వి.కరుణ నియోజక వర్గ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులతో శని వారం వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లాలోని ఏర్పాట్లను వివరించారు. 112 పోలింగ్ స్టేషన్లకు 112 మంది పీవోలు, 112 మంది ఏపీవోలను నియమించామని ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఇద్దరు చొప్పున ఇతర ప్రిసైడింగ్ అధికారుల (ఓపీవో)ను నియమించినట్లు తెలిపారు. 11 చెక్‌పోస్టుల వద్ద రెండు షిఫ్ట్‌ల్లో 22 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్టీ) విధుల్లో ఉన్నాయని, అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రూట్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లను అవసరం మేరకు నియమించా మని, వర్చువల్ సమావేశంలో డీఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

స్వచ్ఛ సుందర చల్లపల్లి అందరి విజయం : డాక్టర్ డీఆర్కె ప్రసాద్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వచ్ఛ సుందర చల్లపల్లి అందరి విజయమని, స్వచ్ఛంద సేవకుల శ్రమ, సమయ దానాలతోనే ఈ ఘనత సాధ్యమైందని స్వచ్ఛ సుందర చల్లపల్లి శ్రమదాన ఉద్యమ వ్యవస్థాపకులు డాక్టర్ డీఆర్కె ప్రసాద్ తెలిపారు. స్థానిక రామన్నపేటలోని జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛ సుందర చల్లపల్లి-ఉద్యమ అనుభవాలను పంచుకుందాం' కార్యక్రమానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ 2014 నవంబర్ 12వ తేదీన 15 మంది బృంద సభ్యులతో పరిశుభ్రత, పచ్చదనం, సుందరీకరణ, ప్లాస్టిక్ నిషేధం వంటి లక్ష్యాలతో ప్రారంభమైన శ్రమదాన ఉద్యమం గడిచిన దశాబ్ద కాలంలో సత్ఫలితాలను అందించిందన్నారు. ప్రతిరోజూ ఊరి కోసం వెచ్చించే గంటన్నర సమయంతో రహదారులు శుభ్రం చేయడం, కలుపు మొక్కలు తొలగించడం, గుంతలు తవ్వి మొక్కలు నాటడం, మొక్కల సంరక్షణకై కంప కట్టడం, మురుగు కాలువలు శుభ్రం చేయడం లాంటి పనులను 'మన కోసం మనం ట్రస్ట్' బృంద సభ్యులు చేపడుతున్నారని తెలిపారు. చల్లపల్లి గ్రామాన్ని బహిరంగ మల విసర్జన రహితంగా మార్చేందుకుగాను స్వయంగా 70 మరుగుదొడ్లు నిర్మించామని, మరో 198 మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించినట్టు చెప్పారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ మన కోసం మనం ట్రస్ట్ సభ్యులను ఆదర్శంగా తీసుకొని ఎవరికి వారు తమ వీధులను, గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పచ్చదనంతో నింపాలని పిలుపునిచ్చారు. నేడు చల్లపల్లిలో 30 అడుగుల లోపు మొక్క ఏదైనా ఉంది అంటే అది డాక్టర్ డీఆర్కె ప్రసాద్, డాక్టర్ పద్మావతి బృంద సభ్యులు నాటిందేనని, ఇప్పటివరకు 30 వేలకు పైగా మొక్కలు నాటి చల్లపల్లిని చల్లటి ప్రదేశంగా మార్చారని కొనియాడారు. కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్రమాకస్ మాట్లాడుతూ దాతలు అందించే ఆర్థిక సాయంతో పాటు స్వచ్ఛంద సంస్థలలో స్వయంగా సభ్యులుగా చేరి నిరాశ్రయులకు, నిర్భాగ్యులకు ప్రేమతో సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు అల్లాబక్షు, నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, స్టెప్ నేత ఆత్మకూరి ధర్మారెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, సుభాని, నారాయణ రెడ్డి, కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ యేసురత్నంను కలిసిన శేషగిరి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శేషగిరి, పవన్లు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం సిద్ధార్థ నగర్లో ఉన్న ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం కార్యాలయం నందు ఆయనను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రగిరి యేసురత్నం వారిని పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణబాబు, వీర పాండ్యన్‌ను కలిసిన ఏపీ ఎంసీపీ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబును, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ వీర పాండ్యన్‌ను ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీ ఎంసీపీ)రాష్ట్ర సెక్రటరీ బిర్రు సందీప్, అసోసియేషన్ గుంటూరు జిల్లా సెక్రటరీ పల్లపాటి లింగరాజు మంగళగిరిలోని వారి కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీ ఎంసీపీ నాయకులు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ 6 సంవత్సరాలు పూర్తయినా వారిని రెగ్యులర్ చేయలేదని వారి దృష్టికి తీసుకెళ్ళారు. అదేవిధంగా ఇంక్రిమెంట్ పాలసీ, ఫిక్స్‌పే, ట్రాన్స్‌ఫర్ పాలసీ, జాబ్‌చార్ట్ గురించి చర్చించారు.

ఉచిత పథకాల అవసరాన్ని పెంచుతున్న పాలకులు, పార్టీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉచిత పథకాల అవసరాన్ని పాలకులు, పార్టీలు పెంచుతున్నాయని విశ్రాంత ప్రిన్సిపల్ ముప్పాళ్ళ ప్రసాదరావు అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన 75 సంవత్సరాల తరువాత కూడా ఉచిత పథకాల అవసరం కొనసాగుతుందంటే ప్రభుత్వాలు, పార్టీలు తామే చేసిన రాజ్యాంగాన్ని, చట్టాలను నిజాయితీగా అమలుపరచకపోవటమే కారణమని ఆరోపించారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఉచిత పథకాల ధోరణి-మూలం-పరిష్కారం' అన్న అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఉచిత పథకాల గురించి సుప్రీంకోర్టు వ్యాఖ్యతో దేశంలో మరోసారి ఈ పథకాలు ఉచితమా? అనుచితమా? అన్న చర్చ జరుగుతుందని, ఈ ధోరణులకు మూలం ఎక్కడున్నదనేది ఒక ప్రశ్న అయితే అందుకు పరిష్కారం ఉందా అనేది రెండవ ప్రశ్న అన్నారు. విశ్లేషకులు ఆర్.వి సింగరయ్య మాట్లాడుతూ చాలా దేశాల్లో భూసంస్కరణలు మంచి ఫలితాలను ఇవ్వటమేకాక వ్యవసాయ రంగంలో సంపద సృష్టి జరిగి అది పారిశ్రామిక అభివృద్ధికి పెట్టుబడిగా ఉపయోగపడిందన్నారు. ఈ సమావేశంలో న్యాయవాది అవధానుల హరి, విశ్రాంత అధికారి మల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం

విశాలాంధ్ర-ఈపూరు : క్రీడల వలన శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ గుంటూరు సమీపంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ స్త్రీ, పురుషుల బెస్ట్ ఫిజిక్ పురుషుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు మార్చి 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు యూనివర్సిటీ ఆఫ్ కాశ్మీర్ శ్రీనగర్‌లో జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ పీపీఎస్ పాల్ కుమార్, ధనలక్ష్మి వ్యాయామ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఇన్‌చార్జ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ అరవింద్, ఆర్.బలరాం నాయక్ తదితరులు పాల్గొననున్నారన్నారు.

దామాషా ప్రకారం కుల కార్పొరేషన్‌లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రంలో బీసీల జనాభా దామాషా మేరకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు, అన్ని బీసీ కులాల జనాభా-పేదరికాల దామాషా మేరకు ఆయా కుల కార్పొరేషన్లకు బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం బీసీల సంక్షేమం-అభివృద్ధి కోసం బీసీ మంత్రిత్వ శాఖకు బడ్జెట్లో కేటాయించిన నిధులను కూడా దారి మళ్ళించి, నవరత్నాలకు కేటాయించడంతో బీసీ సమాజానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న మేరకు ఏడాదికి రూ.30 వేల కోట్లు వంతున, ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు బడ్జెట్‌లో బీసీ మంత్రిత్వ శాఖకు కేటాయించాలన్నారు. అలాగే బీసీల స్వయం ఉపాధికి రూ పదివేల కోట్లు, వృత్తిదారులకు సంబంధించిన ఆదరణ 3 పథకానికి రూ.5 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించాలన్నారు. ప్రతి జిల్లా స్థాయిలో వృత్తిదారులందరికీ అవగాహనా సదస్సుల పేరిట వర్క్ షాపులను నిర్వహించాలన్నారు.

మౌలానా అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే నసీర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భారత స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం సేవలు చిరస్మరణీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. మౌలానా అబుల్ కలాం వర్ధంతి సందర్భంగా శనివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా అనేక సేవలు అందించారని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర చాలా కీలకమని చెప్పారు. భారత దేశంలో విద్యా వ్యాప్తికి అనునిత్యం పరితపిస్తూ, ప్రజల జీవితాల్లో విద్యా దీపాలు వెలిగించారని పేర్కొన్నారు. దేశ అత్యుత్తమ పురస్కారమైన భారత రత్న అందుకున్న వారిలో అబుల్ కలాం ప్రముఖులని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, గింజాం రాఘవేంద్ర, పటాన్ జమీర్ ఖాన్, రఫీ, ఉస్మాన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మెగా సైన్యం పేరుతో సేవా కార్యక్రమాలు : ఆళ్ళ హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నాలుగు దశాబ్దాల కాలంగా రక్తదానం, నేత్ర దానం వంటి కార్యక్రమాలతో పాటూ అన్నార్తులను , ఆపన్నులను ఆదుకుంటూ సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మెగా ఫ్యామిలీ అభిమానులు ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ప్రజలతో మెగా సైన్యం పేరుతో జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి తెలిపారు. శనివారం అరండల్ పేటలోని ఒక హోటల్ లో జిల్లాలోని సీనియర్ మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమంలో గిడుతూరి సత్యం, కంకణాల శంకర్, సుధాకర్ రెడ్డి, శంకర్, నవబోతు తేజ, తిరుమలశెట్టి సాంబశివరావు, గుగ్గిళ్ల సురేష్, సోమి ఉదయ్ కుమార్, బాషా తదితరులు పాల్గొన్నారు.